హైదరాబాద్ వార్త

మంగళవారం 9, సెప్టెంబరు 2014

16 పేజీలు




# ఘనంగా హిందీ వారోత్సవాలు



హిందీ వారోత్సవాలను ప్రారంభిస్తున్న భూవిజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక శాఖల సలహాదారు డాక్టర్ డి.డి.ఓజా. చిత్రంలో డా.రవిరంజన్, ఇన్‌కాయిస్ డైరెక్టర్ షెనాయ్, డిప్యూటీ సిఇఒ చారి తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** హిందీ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర భూవిజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక శాఖల సలహాదారు డాక్టర్ డి.డి.ఓజా అన్నారు. సోమవారం హిందీ వారోత్సవాలను పురస్కరించుకొని ఇన్‌కాయిస్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఓజా మాట్లాడుతూ అధికారికంగా భాషా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తోందన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ హిందీ విభాగాధిపతి డాక్టర్ రవి రంజన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ రోజువారి కార్యక్రమాలను అధికారిక భాషా అయిన హిందీలో నిర్వహించడం ద్వారా హిందీ అభ్యున్నతికి పాటు పడవచ్చన్నారు. హిందీ వారోత్సవాలను పురస్కరించుకొని ఇన్‌కాయిస్‌లో ఉద్యోగులకు వ్యాస రచన, వకృత్వ క్వీజ్ పోటీలు నిర్వహించారు.

అదే విధంగా ఉద్యోగుల పిల్లలకు హిందీ పద్యాల పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ ఎస్.ఎన్.సి.షెనాయ్, డిప్యూటీ సిఎవో కె.కె.వి.చారి, హిందీ కమిటీ సభ్యులు ఎస్.నాగేశ్వర్‌రావు, డాక్టర్ సత్యప్రకాశ్, డాక్టర్ సుప్రీత్, ఆర్.వెంకటశేషు, సెల్వా, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.